ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]
Total No. of Questions : 45 ]

**A**

**CCE RF**
**CCE RR**

Question Paper Serial No. **101**

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

**Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh & Regular Repeater)**

ದಿನಾಂಕ : 28. 03. 2022 ] [ Date : 28. 03. 2022

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 45 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here

**I.** కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : **6 × 1 = 6**

1. పూరాణేతిహాసాలు — ఇది ఈ సంధియగును

   (ఎ) సవర్ణదీర్ఘ సంధి

   (బి) గుణ సంధి

   (సి) వృద్ధి సంధి

   (డి) యణాదేశ సంధి

2. చదువు సంధ్యలు — ఇది ఈ సమాసమగును

   (ఎ) ద్విగు సమాసం

   (బి) తత్పురుష సమాసం

   (సి) ద్వంద్వ సమాసం

   (డి) కర్మధారయ సమాసం

3. కమల — ఇది ఈ గణమగును

(ఎ) స గణం

(బి) ర గణం

(సి) త గణం

(డి) న గణం

4. పులి, సింహం, నక్క, చిలుక — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) పులి

(బి) సింహం

(సి) నక్క

(డి) చిలుక

5. వలనన్, కంటెన్, పట్టి — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) చతుర్థీ

(బి) పంచమీ

(సి) షష్ఠీ

(డి) సప్తమీ

6. వినుత మంచి పుస్తకం చదివెను — ఇందలి నామవాచక పదం

(ఏ) వినుత

(బి) మంచి

(సి) పుస్తకం

(డి) చదివెను

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4**

7. ఐ, ఔ లు : వృద్ధులు :: ఆ, ఈ, ఏ లు : ......................... .

8. ధర్మం × అధర్మం :: వివేకం × ......................... .

9. వృద్ధి : వడ్డి :: దీపం : ......................... .

10. తపనుడు = సూర్యుడు :: ధేనువు = ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 7 × 1 = 7**

11. దూడపాలు త్రాగే దాకా ఆవు ఎలా ఉంది ?

12. పాండవులున్న వనం పేరేమిటి ?

13. పల్లెటూరి ప్రజలు దేనిమీద ఆధారపడియున్నారు ?

14. సంస్కృతంలో సామెతను ఏమంటారు ?

15. తండ్రి మాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ?

16. దుర్యోధనునకు ఎవరిపై ఈర్ష్య ఉండేది ?

17. తిమ్మన ఏ రంగంలో నిపుణుడు ?

**IV.** కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : **10 × 2 = 20**

18. రైతులో త్రిమూర్తుల రూపం ఎలా దాగివుంది ?

19. సద్గుణాఢ్యుని స్వభావం ఎలాంటిది ?

20. వజ్రనాభుడు ఎవరిపై దండెత్తాడు ? ఈయన సేనలు ఎక్కడ విడిది చేశాయి ?

21. ధన దాన్య పుత్ర బాంధవ జన లాభంబులు దేనితో సరికావు ?

22. కల్పన జన్మస్థలమేది ? వారి తల్లిదండ్రులెవరు ?

23. రైతుకు ఇష్టమైన ఆటలు ఏవి ?

24. సామెతలు ఎన్నిరకాలు ? అవి ఏవి ?

25. కంబార ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?

26. వృద్ధ మాతాపితలున్న యిల్లు ఎలా వర్ధిల్లుతుంది ?

27. కత్తిని వీరమ నాయునికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ?

**V.** కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : **2 × 3 = 6**

28. గోన బుద్ధారెడ్డి

29. దేవులపల్లి రామానుజరావు

**VI.** కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : **1 × 3 = 3**

30. ఎంచమునీంద్రులందు విజితేంద్రియుడెన తపస్వికూర్మిగా

**VII.** కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి : **1 × 3 = 3**

31. కృష్ణుని కీర్తి హంస వలె ఆకాశగంగయందు విహరించుచున్నది.

**VIII.** కింది సామెతలలో ఒకదానిని వివరించండి : **1 × 3 = 3**

32. అనువుగాని చోట అధికులమనరాదు.

లేదా

పేదవాని కోపం పెదవికి చేటు.

**IX.** కింది వానికి సందర్భములను వివరించండి : **6 × 3 = 18**

33. గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.

34. మాటలాడ పనికలిగి వచ్చితిని.

35. ఎటుల వన్నియదెచ్చెదో నాకు పుత్రికా!

36. పుట్టి బుద్ధెరిగిన నాటినుండి కలలు కనింది.

37. కంబారగారి సాహితీ ప్రతిభను రూపొందించింది.

38. దేశభాషలందు తెలుగు లెస్స అను నానుడి ఎరుగరా!

**X.** కింది పద్యానికి సారాంశాన్ని రాయండి : **1 × 4 = 4**

39. ఓహో, కృషీవల! ఓ కష్టజీవి

జీవాలు సంసృష్టిజెందు నీకృషిని,

లోకాలు జీవించు నీ కష్టమందు

అన్నదాతవు నీవు అన్నమే నీవు

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. చదువదియెంత గల్గిన ..........................................

...................................................................

...................................................................

.................................... నేర్చునటయ్య భాస్కరా!

లేదా

భూషలుగావు ....................................................

...................................................................

...................................................................

........................................ నశియించునన్నియున్.

**XII.** కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

41. 'అదృష్టవంతుల కాపదలు సంపదలుగనే పరిణమించును గదా' - దీనిని వివరించండి.

లేదా

కౌరవ పాండవుల మధ్య కలహానికి దారితీసిన పరిస్థితులను వివరించండి.

42. ఆవు దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?

లేదా

వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**XIII.** కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : **1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. భారవి భట్టు యొక్క తండ్రి భవాని భట్టు. ఇతడు గొప్ప పండితుడు. అట్లగుటచే తన కుమారుని విద్యా ప్రతిష్టుని చేసి ఇరువది సంవత్సరములు దాటక ముందే గొప్ప పండితున్ని చేసెను. బాల్య వయస్సునకు మించిన పాండిత్యము, తగిన కవిత్వం దానికి తగిన వినయ సంపత్తి భారవికి పెట్టని అలంకారములై విశేషకీర్తిని చేకూర్చెను.

'పుత్రాధిచ్ఛేత్ పరాజయం' అను ఆర్యోక్తి భవాని భట్టు నందు సార్థకమయ్యెను. భారవి సకల శాస్త్రములందు తండ్రిని మించిన తనయుడయ్యెను. అందుచే భవాని భట్టు సర్వవిధముల తన్ను ధన్యునిగా భావించెను. విద్వాంసులెవరైనా భవానీ భట్టునొద్ద కుమారుని గూర్చి స్తోత్రము చేసినపుడు భవానీ భట్టు మాత్రము కుర్రవాడు వానికేమి తెలియును. వానికేమియును రాదు. మీకు వాని యందుగల అభిమానము చేత అట్లనుచున్నారు.

ప్రశ్నలు :

అ) భవాని భట్టునందు సార్థకమయ్యే ఆర్యోక్తిని తెలపండి.

ఆ) భారవికి పెట్టని అలంకారములను తెల్పండి.

**XIV.** కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి : **1 × 5 = 5**

44. మీరు చూచిన విహారయాత్రా విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

లేదా

మంచి నీటి సమస్యను పరిష్కరించమని కోరుతూ మున్సిపల్ శాఖాధికారికి లేఖ రాయండి.

**XV.** కింది వానిలో ఒక దానికి **15** వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : **1 × 5 = 5**

45. విద్యార్థులు – సంఘసేవ

లేదా

బాలకార్మిక వ్యవస్థ – నిర్మూలన